
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 2 ఏప్రిల్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





గోడౌన్లలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వి.వి ప్యాట్స్ గోడౌన్లను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న,నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి,రసూలు తదితరులు పాల్గొన్నారు.




గోడౌన్లలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

అవ్వా..తాతల నిరీక్షణ..!

ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ వలంటీర్ల ద్వారా ఇంటికి వచ్చి పంపిణీ చేసే పింఛన్ కోసం సోమవారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా అవ్వా, తాతలు ఎదురు చూశారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇసి వలంటీర్ల ద్వార పంపణీని నిలుపుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అనేక మంది ఈ విషయం తెలియకపోవడంతో పింఛన్ కోసం చూశారు. రేపటి నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది ద్వార కేంద్రాల వద్దే పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓ వేళ సచివాలయం రాలేని వారికి ఇంటికి వెళ్లి అందజేస్తారు. ఎన్నికల నేపథ్యంలో అధికారపార్టీ నేతలు దీనిని రాజకీయం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు పింఛన్ నిలుపుదల చేశారని, జగన్ ఇవ్వాలని చూశారని పింఛన్ దారుల్లో మార్కులు తెచ్చుకునే పనిలో ఉన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లా వ్యాపితంగా ప్రతి నెలా 3.19 లక్షల మందికి రూ.95.77 కోట్లు పంపిణీ చేస్తున్నారు. సోమవారం ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు.

-రేపటి నుంచి పింఛన్ల పంపిణీ
-సచివాలయాల వద్ద తీసుకోవాలి
-3.19 లక్షల మందికి రూ.95.77 కోట్లు



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి


అవ్వా, తాతల పింఛన్లలో ఎన్నికల రాజకీయం రాజుకుంది. ఎన్నికల కోడ్‌లో భాగంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిలుపుదల చేయాలి. సాధారణంగా జరిగే సంక్షేమ కార్యక్రమాలు నిలుపుదల చేయరు. దీనిని అధికారపార్టీ వివాదం చేస్తుంది. వలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులా? వైసిపి కార్యకర్తలా? ఇప్పటికీ స్పష్టం కాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల సిద్ధం సభలో " వలంటీర్లు మన కార్యకర్తలు, రేపు ఎన్నికల్లో అవ్వా తాతలను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓట్లు వేయించాలి" అని చెప్పారు.. ఓ సభలో "ఎంపి విజయసాయిరెడ్డి రాష్ట్రంలో వలంటీరులందరూ మనపార్టీ కార్యకర్తలే. వారు ఎన్నికల్లో ఉపయోగపడాలి" అని ప్రకటించారు. వలంటీర్ల ఉద్యోగాలు గ్రామీణ ప్రాంత వైసిపి నేతల సిఫార్సులతో ఎంఎల్ఎల ఆదేశాలతో ఎంపిక చేశారు. ఇది జగమెరిగిన సత్యం. వలంటీర్లు ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికల్లో పనిచేస్తారో లేదో చూడాలి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటింటికి వెళ్లి వలంటీర్లు పంపిణీ చేసే పింఛన్ల నిలుపుదల చేసింది. 3వతేదీ సచివాలయ సిబ్బంది ద్వార పింఛన్లు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పింఛన్ల దారులు నేరుగా సచివాలయలకు వెళ్లి అక్కడ పెన్షన్ తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఓవేళ నడవలేని పరిస్థితుల్లో ఉంటే ఈనెలా 5 వతేదీ ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలోని పంచాయతీ సెక్రటరీ అకౌంట్‌కు నగదు బదిలీ చేస్తారు. నగదు డ్రా చేసి పంపిణీ చేస్తారు. పంపిణీ ఆలస్యమవుతుంది తప్ప, ఆగిపోదు. దీనిని అధికారపార్టీ రాజకీయం చేయ డానికి సిద్ధమైంది. టిడిపి నేత చంద్రబాబునాయుడు పింఛన్ నిలిపేయాలని ఇసిని కోరి ఇలా చేశారని, జగనన్న వస్తేనే మీకు పింఛన్ ఒకటో తేదీ వస్తుందని సోమవారం ఉదయం నుంచి విస్తృతంగా ప్రచారం చేసుకొని రాజకీయ లబ్ధిపొందడానికి చూస్తున్నారు.

3.19 లక్షల మందికి రూ.95.77 కోట్లు..!

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ జిల్లా వ్యాపితంగా 3,19,961 మందికి వివిధ రకాల పింఛన్లు రూ.95 కోట్లా, 77 లక్షలా 58 వేలు పంపిణీ చేస్తుంది. వలంటీర్లు ముందురోజు నగదు డ్రా చేసుకొని ప్రతి ఇంటికీ వెళ్లి ఉదయం చేర్చుతున్నారు. వృద్ధాప్య పింఛన్ 1.73 లక్షల మందికి రూ.5.19 కోట్లు, వితంతువులు 74,547 మందికి రూ.2.23 కోట్లు, వికలాంగులు 33,489 మందికి రూ.కోటి, చేనేత కార్మికులు 3,246 మందికి రూ.97 లక్షలు వీరితో పాటు మత్స్యకారులు, ఒంటరి మహిళ, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్స్, కళాకారులు, సైనిక్ వెల్ఫేర్ పెన్షనర్స్, అభయ హస్తం, ఆరోగ్య పింఛన్ హెఐవి పెన్షన్ మొత్తం అందజేస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ 85 నుంచి 90 శాతం, రెండో రోజు 95 శాతం, ఐదోరోజు 98 శాతం పంపిణీ జరుగుతోంది. ఈ మొత్తం ఇవ్వడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరూ అపోహలు, అధైర్య పడవద్దని రేపటి నుంచి పంపిణీ జరుగుతోందని అధికారులు తెలిపారు. సచివాలయం వద్దకు వస్తే, ఇస్తారని, లేదంటే సిబ్బంది వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు, ఇసి ఆదేశాలతోనే ఇలా సాగుతుందన్నారు.

సిపిఎం ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 54 డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలోని లక్ష్మీ స్ట్రీట్,చిన్న మసీదు ప్రాంతం, లంగర తోట తదితర ప్రాంతాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్ సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో క్కువ శాతం ప్రజలు రోజూవారీ కూలీలు చేసుకొని జీవనం సాగిస్తుంటారన్నారు. రుణాలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు చేసుకున్న స్థలాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం లేకపోవడంతో నిరుపేదలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారన్నారు. పెన్నా నదికి అత్యంత చేరువలో ఉన్న ప్రాంత ప్రజలకు కార్పోరేషన్ తాగేందుకు నీటిని సరఫరా చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పెన్నా నది ఒడ్డునే ఉన్నప్పటికీ నగరంలో మంచినీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలు నివసించే ప్రాంతాల పట్ల వివక్ష తగదని, ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం అన్ని ప్రాంతాలకు కల్పించాలని డిమాండ్ చేవారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపట్టకపోవడం కారణంగా మురుగు నీరు రహదారులపై నిలిచిందన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సిపిఎం పలు దపాలుగా పోరాటాలు, ఉద్యమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అందజేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఇలా అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత సిపిఎంకు మాత్రమే దక్కుతుందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. ప్రభుత్వాలు పంపిణీ చేసిన నివాస స్థలాల సంఖ్య కంటే సిపిఎం పోరాటం చేసి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందజేసిన సంఖ్య అధికంగా ఉందన్నారు. నగరంలో గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ పోరాటం చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పాలన ప్రజలందరూ గమనిస్తున్నారని, మణిపూర్‌లో జరిగిన ఘటన ఉదాహరణ అన్నారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. అటువంటి పార్టీకి మద్దతు ఇస్తున్న టిడిపి వైసిపి జనసేన పార్టీలకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గానికి పోటీ చేయనున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించాలంటూ ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఆ డివిజన్ శాఖ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సిపిఎం సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఇంటింటి ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

పోలీస్ అధికారులకు వీడ్కోలు

నెల్లూరు : జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న అధికారులకు ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్‌హాల్ నందు ఆత్మీయ వీడ్కోల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేస్తున్న అధికారుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో మీరు చేసిన సేవలు మరువలేనివన్నారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుం చుకుంటుం దన్నారు. ఏఒగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఎం. విజయ్ కుమార్, డిఏఆర్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ఉద్యోగవిరమణ చేస్తున్న బి. వెంకటేశ్వర్లు, పోలీసు స్టోర్స్‌లో పనిచేస్తున్న హోం గార్డు పి.గౌరీ మోహన్‌లను ఘనంగా సన్మా నించారు. అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ యస్ .పి.(క్రైమ్స్) ఏవి ఆర్‌పిబి. ప్రసాద్, అడిషనల్ యస్. పి.(ఏఆర్) శ్రీనివాస రావు,ఏఒ, ఏఆర్, హెచ్‌డి డిఎస్‌పి,ఎస్‌బి సిఐలు, ఆర్‌ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర అధికారులు, డిపిఒ సిబ్బంది విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని చాగొల్లు గ్రామంలో ఆదివారం రాత్రి కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ గుంజి వెంకట రమణమ్మ, కారసాల శ్రీనివాసులు, కడియాల సుబ్బారావు, కడియాల సుధాకర్, తన్నీరు శ్రీనివాసులు, తన్నీరు నరసింహారావు, బాపట్ల వెంకటరావు, చేవూరు శేషయ్య, పురుగుంట్ల కోటేశ్వరరావు, డొక్క మహేష్, కడియాల కొండప నాయుడు ,కడియాల సుబ్బులు, జాజుల సుబ్బారావు, గుంజి సుబ్బారావు తదితరులు చేరారు. తొలుత గ్రామంలోకి వచ్చిన నాగేశ్వరావు, ఇతర నాయకుల పై గ్రామస్తులు పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఉయ్యాల భానుచందర్ ఉన్నారు.



టిడిపిలో చేరినవారితో ఇంటూరి

తోకల కొండయ్యను కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : మహీధర్ రెడ్డికి సహకరించినట్లే తనకు సహకరించాలని మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్యను సోమవారం వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదవ్ కోరారు. సోమవారం ఆయన కొండయ్యను కలిశారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చెనికల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పండిట్ సంపత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వీరితోపాటుగా ఉపాధ్యాక్షులుగా వి.వి. సుబ్బారావు , జాయింట్ సెక్రటరీగా సి.హెచ్. నాగేంద్ర శర్మ, ట్రెజరర్‌గా వి.వి. ఏ.సుబ్బరామయ్య, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎం. ప్రసా దరెడ్డి, లైబ్రేరియన్ జి.రవీంద్ర, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎస్.కె. యాసిన్ బాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకోయడం జరిగింది. వీరి పదవీ కాలం ఏడాది ఉంటుంది. ఎన్నికల అధికారి టి.గోపాలకష్ణమూర్తి ఎన్నికలు నిర్వహించారు.




రమేష్ యాదవ్ (అధ్యక్షులు)



పండిట్ సంసత్ కుమార్(కార్యదర్శి)

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మూడో సచివాలయం ఐదో వార్డ్ లో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ , సతీమణి బుర్రా లక్ష్మి ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్లమెంటుకు విజయసాయిరెడ్డిని కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధుసూదన యాదవ్‌ను ఆదరించాలని ప్రచారం నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ వైయస్సార్సీపి నేతలు గణేశం గంగిరెడ్డి, గేరా చిరంజీవి, చనమాల కోటేశ్వరరావు, గేరా మనోహర్, చీమకుర్తి కష్ణారెడ్డి, చనమాల శ్రీధర్, కట్టా శరత్, చనమాల వెంకటేశ్వర్లు డిసిహెచ్ మాలకొండయ్య, పొనుగోటి ప్రభాకరు, రేణమాల అయ్యన్న, గేరా జైపాల్, జమ్మలమడుగు రవి, పెయింటర్ వెంకటేశ్వర్లు,షేక్ మస్తాన్వలి, షేక్ రహీం ,లక్ష్మీనారాయణ, నగళ్ళ నారయ్య, అమ్మనబోయిన మాధవరావు,రేణమాల మహేష్, షేక్ హమీద్, తలపనేని గోపి జిల్లెలమూడి కోటేశ్వరరావు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను విద్యుత్తు శాఖ ఎస్ఈ వి.విజయన్ సోమవారం తనిఖీ చేశారు. నగర నియోజకవర్గం పరిధిలోని వెంగళరా వునగర్ ప్రాంతంలోని మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాల, నగర పాలక ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, ఆయా కేంద్రా లకు విద్యుత్తు సరఫరా అవు తుందా.. లేదా అని పరి శీలించారు. ఆయన మాట్లా డుతూ ఇండస్ట్రీ యల్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఐ. లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయం ప్రారంభం


ప్రజాశక్తి-గుడ్లూరు : వైసిపికి గుడ్లూరు మండలం పట్టుకొమ్మ అని కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. గుడ్లూరులోని వాటర్ ట్యాంక్‌కు ఎదురుగా ఉన్న భవనంలో పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని నలుమూలల నుంచి వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కొత్తపేట స్వర్ణజిపురం మాచర్ల చీమిడిదిపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సభల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

పింఛన్ల పంపిణీలో అసత్య ప్రచారం మానుకోవాలి

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

పింఛన్ల పంపిణీ విషయంలో వైసిపి అసత్య ప్రచారం చేయడం తగదని నెల్లూరు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు నియోజకరవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం కందుకూరు నియోజకవర్గంలో టిడిపి ఎన్నికల శంఖారావం పూరించింది. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు మండలంలోని పలుకూరు నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. టిడిపి కూటమి అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగుతున్న తమను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో శింగరాయకొండ వద్దకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ నేతలు, బిజెపి జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పంటవారిపాలెం మీదుగా నేతలు పలుకూరు చేరుకోగానే వారికి అపూర్వ స్వాగతం లభించింది. పోలేరమ్మ గుడిలో పూజల అనంతరం, అభిమాన నేతలను ఎడ్ల బండి పైకి ఎక్కించి గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తప్పెట్లు, బ్యాండ్ మేళంతో నాయకులను స్వాగతిస్తూ, బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు, మహిళా కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా బైక్ ర్యాలీలో పాల్గొని సందడి చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ విషయంలో వైసిపి అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. పింఛన్ల పంపిణీ ఆపాలని టిడిపి ఎక్కడా ఫిర్యాదు చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక పింఛన్ రూ. 4 వేలకు పెంచి ఇవ్వనున్నట్లు తెలిపిఆరు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనేది చాలా మంచి పథకమన్నారు. . ఎంపీగా నన్ను, ఎమ్మెల్యే గా ఇంటూరి నాగేశ్వరరావుని ఆదరించాలని కోరారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను పక్కా లోకల్. ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను అని తెలిపారు. వైసిపి తరపున పోటీ చేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్ నాన్ లోకల్ అభ్యర్థి. కనిగిరిలో ఆయన చేసిన ఘనకార్యాలతో అక్కడి ప్రజలు తరిమి పంపించేశారన్నారు. కనిగిరి ప్రాంతంలో ఎవరిని అడిగినా మధుసూదన్ అక్రమాల గురించి గుక్కతిప్పుకోకుండా చెబుతారన్నారు. ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు.



మాట్లాడుతున్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి, పక్కన ఇంటూరి

టిడిపిలో పలువురు చేరిక

స్థానిక వీరభద్ర స్వామి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సఖ్యలో టిడిపిలో చేరారు. పలుకూరు బీసీ కాలనీ, వెంకన్నపాలెం గ్రామానికి చెందినవారికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఇంటూరి నాగేశ్వరరావు కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ బిజెపి హరిబాబు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు


ఇంటింటి ప్రచారం : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, ఎంఎస్‌సి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ పిలుపునిచ్చారు. వారి గెలుపునకు ఇంటింటి ప్రచారం చేస్తామని తెలిపారు. ఆదిత్య హోటల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటూరి నాగేశ్వరావు గెలుపు కోసము కందుకూరు నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి ఇంటింటికి తిరిగి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తా మన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాన్నారు. రావినూతల ముత్తు మాదిగ ఎం.ఎస్.పి నియోజకవర్గ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కిట్టు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉలవపాడు మండల అధ్యక్షులు రావినూతల ఐజాక్ మాదిగ, సిహెచ్ వినయ్ మాదిగ, బన్నీ మాదిగ, ఎంఆర్పిఎస్ గుడ్లూరు మండలం నాయకులు తాటిపర్తి రవీంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు సందీప్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ శ్రీనాథ్ మాదిగ, రవీంద్ర మాదిగ, జలదంకి రమేష్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య నియోజకవర్గ అధ్యక్షులు గౌడు పేరు అభినయ్, చదలవాడ శ్రీను, ఓరిపల్లి సుభాష్, జంగిల్ జాన్ మార్క్, గడ్డం బాబు ఉన్నారు.

కంచర్ల రామయ్య జన్మదినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు


ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య జన్మదినోత్సవం సోమవారం జరిగింది. ఆరోగ్యం సహకరించనందున కాలేజీలో ప్రతిపాదించిన వేడుకలన్నిటిని రద్దుచేసి, ఇంటికే పరిమితం చేశారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఉదయం 9 గంటల నుండి కరస్పాండెంట్ ఇంటికి విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ ఆధ్వర్యంలో ఇసిఇ విభాగం అధ్యాపకులు గజమాల, పుష్ప కిరీటంతో, సత్కరించారు. అలాగే కంప్యూటర్ విభాగ అధ్యాపకులు డాక్టర్ కే.సుబ్బారెడ్డి, ఎం.ఎం.రాయుడు, ఎస్.శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. సైన్స్ అండ్ హ్యూమనీటిక్స్ విభాగ అధిపతి డాక్టర్ సూరియా బేగం, జి.ప్రసాద్, ఎలక్ట్రికల్ విభాగం షరీఫ్,ఎస్.ఎం.రూప, ఎస్.ఎం.మీరావలి, ఏడుకొండలు ఆరిఫ్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఎం.బి.ఎ విభాగాధిపతి డాక్టర్ దస్తగిరి ఆధ్వర్యంలో డాక్టర్ పావని, వెంకట్రావు, బాలకష్ణ లు పుష్ప మాలాంకతం చేసి రామయ్యకు జన్మదిన శుభాశీస్సులు తెలిపారు. డిగ్రీ నర్సింగ్ విద్యార్థినులు కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి, లెక్చరర్ సోనీ, విద్యార్థుల జన్మదిన చప్పట్లు శుభాకాంక్షల మధ్య కేక్ కట్ చేసి జ్ఞాపికను అందుకున్నారు.



విద్యార్థుల మధ్య జన్మదినోత్సవ వేడుకలు జరుపు కుంటున్న కంచర్ల రామయ్య

అభ్యర్థుల దృష్టికి సమస్యలు


ప్రజాశక్తి -కందుకూరు : ఉలవపాడు మండలం పెదపట్టపుపాలెం గ్రామంలో సోమవారం నెల్లూరు పార్లమెంటు టిడిపి కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కందుకూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలో అభివద్ధి, పార్టీ పరిస్థితి గురించి కొద్ది సేపు చర్చించారు. స్థానిక చెరువు కింద 600 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందని, గతంలో చెరువుకు నీటిని తరలించే కాలువ పనులు మధ్యలో నిలిచిపోయాయని, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు నేతల దష్టికి తెచ్చారు. సముద్రం దగ్గరకు వెళ్లడానికి బకింగ్ హామ్ కెనాల్ పైన బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే టిడిపి ప్రభుత్వంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామనాన్రు. రెడ్డిపాలెం బస్టాండ్ వద్ద కొద్దిసేపు ఆగి స్థానికులతో మాట్లాడారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆవుల రఘు, నాయకులు ఆవుల సోమయ్య, కొండూరి జయరాం, ప్రళయకావేరి రామమూర్తి, పుల్లా వెంకట్, పుల్లా ప్రసాద్ ఉన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న వేమిరెడ్డి, ఇంటూరి

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : ఇందుకూరుపేట తాలూకా ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపి హంస) నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం నిర్వహించారు. నూతన అధ్యక్షురాలిగా మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన పబ్లిక్ హెల్త్ నర్సు జి.అరుణారాణి, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎ.వి.రమేష్‌ను అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ కె.వరలక్ష్మి జనరల్ సెక్రె టరీగా, జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్‌డి వు హేష్ కు మార్ ను కోశాధికారిగా ఎంపిక చేశారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో హంస అసోసియేషన్ నా యకులు ఏ.హరిబాబు, మహిళా నేతలు ఆర్.ఇందిర, శ్రీనివాసులు, చేజర్ల సుధాకర్ పాల్గొన్నారు.





విలేకర్లతో మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

వలంటీర్ల వ్యవస్థపై కుట్ర

ప్రజాశక్తి-కందుకూరు : వలంటీర్లను చూస్తేనే చంద్రబాబుకు భయం పట్టుకుందని, అందుకే ఆ వ్యవస్థపై చంద్రబాబు కుట్ర పన్నారని వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. .జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారన్నారు. సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ,జె సి ఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, ఉలవపాడు పార్టీ అధ్యక్షులు ఎన్ పోతురాజు, మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



మండపం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి

మండపం నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - కందుకూరు : అంకమ్మ తల్లి దేవాలయం అనివేటి మండప నిర్మాణ పనులను శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సోమ వారం పరి శీలించారు. మండపం నిర్మాణంలో ఉపయోగించే స్థంబాలను పరి శీలించి పలు సూచనలు చేశారు.మహీధర్ రెడ్డి వెంట కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు,ఆవుల మాధవరావు, ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శివ, శిల్పి శ్రీనివాస్ ఉన్నారు.



వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం కొనదిన్నె, ఆముదాలదిన్నె, తాళ్లపాలెం మజరా గ్రామాల్లో సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగింది. అడుగడుగునా మహిళలు అపూర్వ ఆహ్వానం పలికారు. ప్రజలను ఉద్దేశించి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి మహిళకు లబ్ధిచేసిన పథకాల గురించి అడిగి తెలుసుకుంటూ పిల్లల భవిష్యత్తు వృద్ధులకు అనేకమైన సంస్కరణ చేసిన జగనన్నకు మనందరం రుణపడి ఉన్నామని, ఆయన రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. వైద్య వృద్ధుల్లో విద్యా వ్యవస్థలో ఆయన చేసిన గొప్ప క్రియలను ఒక్కొక్కటిగా వివరిస్తూ, ప్రతి పాఠశాలకు అర్హులయ్యేలా ఎంఎల్ఏ వివరించారు. ఇవి మాదిరిగా ఎల్లకాలం మనకు మేలు జరగాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని కనుక అమూల్యమైన ఓటును ఎంఎల్ఎగా తనకు, ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా తీర ప్రాంతంలో, పట్టణ అభివృద్ధి జిల్లా అభివృద్ధి మనకు సాధ్యమవుతుందన్నారు.

దగదర్తి విమానాశ్రయంపై అసత్యాలు

- దళిత సంఘర్షణ సమితి విమర్శలు

ప్రజాశక్తి-కావలి

విజయసాయిరెడ్డి, బీద మస్తాన్ రావులు విమానాశ్రయం తెస్తామనడం మరోసారి స్థానిక ప్రజలను మోసం చేయడమేనని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. సోమవారం కావలి పట్టణంలోని స్థానిక "జర్నలిస్ట్స్ క్లబ్"లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ దగదర్తిలో ఆదివారం వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారంలో దగదర్తి ప్రజలనే కాకుండా బోగోలు, అల్లూరు, కొడవలూరు చుట్టుపక్కల మండలాల ప్రజలను మోసానికి గురిచేస్తున్నారని తెలిపారు. 6 సంవత్సరాల కిందట చంద్రబాబు నాయుడు ప్రారంభించిన దామవరం విమానాశ్రయం 1800 ఎకరాల్లో ప్రారంభించారని 670 ఎకరాలకు మాత్రమే డబ్బులు ఇచ్చారని తెలిపారు. మిగతా 335, 336 సర్వే నెంబర్లలో ఇంకా 700 ఎకరాలకు డబ్బులు ఇవ్వాల్సి ఉందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోని వీరేపల్లి నుంచి చాకిచర్ల వరకు సర్వే చేసి ఇక్కడి విమానాశ్రయాన్ని రద్దు చేశారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు మాటలతో మోసం చేయడమేనని స్థానిక ప్రజలకు ఉద్యోగాలు చేయకుండా, బి.ఎం.ఆర్. లాంటి కంపెనీలకు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అస్సాం, బెంగుళూరు వంటి ప్రాంతాల నుంచి నిపుణులను తెచ్చుకుని పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. స్థానిక యువకులకు మాత్రం రాయి పొట్టు ఒలిచే ఉద్యోగాలు ఇస్తున్నారని తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. భూములు మాత్రం లాక్కొన్నారని తెలిపారు. అన్ని కూడా పేద వర్గాలకు చెందిన భూములను ఎకరాకు రెండు లక్షలు ఇచ్చి 200 ఎకరాలు గుంజుకున్నారని తెలిపారు. అదే విధంగా ఎన్.ఆర్.శంకరన్ ఇచ్చిన బాలకార్మికుల పొలాలు 13 ఎకరాలను కూడా ఫ్యాక్టరీలో కలుపుకున్నారు వారు నీతులు చెప్తున్నారని తెలియజేశారు. స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని జగనన్న చెప్తున్నప్పటికీ ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇవ్వకపోగా స్థానిక యువకులు సారాయి కేసులు, ఇతర కేసుల్లో ఇరుక్కుని జైలుపాలు అవుతున్నారని తెలిపారు. గిరిజనుల చేతి వృత్తి శిక్షణ కేంద్రం నిర్మించి ఆరు సంవత్సరాలు అవుతున్నా, దాని గురించి పట్టించుకోలేదన్నారు. మళ్లీ ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చి విమానాశ్రయం తెప్పిస్తామనడం ఘోరమైన విషయమన్నారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, కంకణాల ఏడుకొండలు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎస్. మల్లి


మహిళలందరూ స్వశక్తితో ఎదగాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రతి మహిళా స్వశక్తితో ఎదగాలని టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండలం బొమ్మరాజు చెరువులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా నేతల ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాకర్ల హాజరై మాట్లాడుతూ మహిళలకు ఆస్తిహక్కు ఉద్యోగ అవకాశాలు కల్పించి పెద్దపేట వేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. మహిళలకు నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్రం కల్పిస్తానన్నారు. అందుకోసం ఎనిమిది మండలాల్లో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు బాగుపడతాయన్నారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా పలువురు మహిళలకు టైలరింగ్ బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేశామన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించారని, తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఆ విధానాన్ని తుంగలో తొక్కి రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. మైనార్టీ సోదరీమణుల కోసం ప్రత్యేకంగా పథకాలు ఏర్పాటు చేసి ముస్లిం మైనార్టీలకు అండగా టిడిపి ఉంటుందన్నారు. రానున్న ఎన్నిక పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మహిళలు ముక్తకంఠంతో అన్నారు. కార్యక్రమంలో సీతారాంపురం మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, ఎస్‌టిసెల్ అధ్యక్షురాలు జయలక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి శాంతమ్మ, అరుణ, మనిషా, నాదెండ్ల రమాదేవి, అంకమ్మ, రాజేశ్వరి, శాంతి, ప్రసన్న, మహిళా నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకర్ల సురేష్



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఖాదర్‌పూర్ వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరిగాయి. సోమవారం నెల్లూరులోని ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో గువ్వల పెంచలరెడ్డి, గువ్వల వెంగళ రెడ్డి, అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి, అన్నవరపు నారాయణ రెడ్డి, ఎగ్గొని వెంకటేశ్వర రెడ్డి, నరసింహారెడ్డి, అన్నవరపు వెంకటేశ్వర రెడ్డి, బారెడ్డి సుబ్బారెడ్డి, కన్నెమరకల రామస్వామి, తిరువాయిపాటి హరి, కన్నెమరకల ప్రసాద్, తుడుం మురళీ, 50కుటుంబాలు టిడిపిలో చేరగా ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలం బిసి కాలనీ చెందిన 50మంది యువత వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో గొల్లపల్లి గిరి వెంకటేష్‌లు కాలనీకు చెందిన 50మంది యువకులతో పార్టీ కండువాలు వేసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని బిసికాలనీ యువకులు హామీనిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీకి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని అదరిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో బిసికాలనీకి చెందిన యువకులు పాల్గొన్నారు.



'ఆనం'ను కలిసిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని సోమశిల మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు ఉప్పల విజయ్‌కుమార్, సోమశిల మాజీ ఎంపిటిసి, టిడిపి నాయకులు యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో సోమశిల తెలుగు తమ్ముళ్లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు ప్రజల టిడిపికి ఓటు వేసేందుకు సిద్ధం చేయాలని ఆనం సూచించినట్లు తెలిపారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో గ్రామానికి చెందిన ఐదుగురికి పార్టీ కండువాను కప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, పొంగూరు మురళి, ముక్కు నాగరత్నం, అబ్దుల్ రెహమాన్, చంటి, పోకల శ్రీనివాసులు రెడ్డి, చింతకాయల నర్సింహులు, ముక్కు మస్తాన్, ముస్లిం టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 930 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వాటిలో 827పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 78పొగాకు బేళ్లను తిరస్కరించారని తెలిపారు. వాటిలో ఎన్ఎస్24ఎన్ బి52సిఆర్ 01, బిఆర్ 01ఉన్నాయన్నారు. అధిక బరువుతో ఉన్న 25పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.232కాగా కనిష్ఠ ధర రూ.220, సగటు ధర రూ.228.09 నమోదు కాగా, వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

సచివాలయాల వద్దే పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి వరికుంటపాడు

మండల వ్యాప్తంగా ప్రభుత్వం అందించే పెన్షన్లు 3వ తేదీన సచివాలయాల వద్దే పంపిణీ చేయనున్నట్లు సోమవారం ఎంపిడిఒ వెంకట కృష్ణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వలంటీర్లు ఎవరూ కూడా కర్తవ్య నిర్వహణ చేయకూడదని తెలిపారు. అందులో భాగంగా ఎన్నికలు అయిపోయేంత వరకు సంక్షేమ పథకాలు అందించడానికి వీలు లేదన్నారు. అలాగే వారికి ప్రభుత్వం అందించిన మొబైల్, బయోమెట్రిక్ మిషన్, ప్రభుత్వానికి సంబంధించిన సామగ్రి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. వాటిని జిల్లా ఎన్నికల అధికారికి పంపుతామన్నారు. అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తూ.చా. తప్పకుండా పాటించాలన్నారు. ఇందులో భాగంగా వివిధ రాజకీయాల పార్టీల నాయకుల ఫొటోలు, తదితర ఫ్లెక్సీలు లాంటివి ఎక్కడ కనిపించకుండా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 3 బుధవారం సచివాలయం వద్ద పెన్షన్లు పంపిణీ చేస్తామన్నారు. పెన్షన్ లబ్ధిదారులు ఆధార్ కార్డు కానీ లేక ఇతర గుర్తింపు కార్డుతో రావాలన్నారు. వికలాంగులకు, నడవలేని వారికి పంచాయతీ కార్యదర్శి కానీ, సచివాలయ సిబ్బంది కానీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్ పంపిణీలో భాగంగా సచివాలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.



వరికుంటపాడు ఎంపిడిఒ కార్యాలయం

పెన్షన్ల పంపిణీపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపై ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ అవగాహన సమావేశం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున పెన్షన్ల పంపిణీ ఇళ్ల వద్ద కాకుండా సచివాలయం వద్దనే ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియ ఏప్రిల్, మే, జూన్‌లలో సచివాలయం వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహిస్తామన్నారు. ప్రతీ పెన్షన్‌దారులు వారి సచివాలయానికి వెళ్లి వారి గుర్తింపుగా ఆధార్ కార్డు తీసుకెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితులలో పెన్షన్ బుక్ తీసుకుని రాకూడదని, వేసవి కాలం అయినందున సచివాలయం వద్ద తాగునీటి వసతి కల్పించాల్సిన బాధ్యత సదరు పంచాయతీ కార్యదర్శి దేనన్నారు. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉన్న ఈ సమయమందు పెన్షనర్లకు ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షన్ చెల్లిస్తామని తెలిపారు. పెన్షన్ పంపిణీ చేసే సచివాలయం వద్ద పబ్లిసిటీ గానీ ఫొటోలు, వీడియోలు తీయడం గానీ ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమన్నారు. సచివాలయం వద్ద పెన్షనర్ల రద్దీని నివారించడానికి 5 లేక 6 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇది పూర్తిగా పంచాయతీ సెక్రటరీ బాధ్యత అని తెలియజేశారు.



ప్రచారం నిర్వహిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

22వ వార్డులో 'కావ్య' ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 22వ వార్డులో కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 22వ వార్డు టిడిఇ ఇన్‌ఛార్జి, మాజీ కౌన్సిలర్ కుందుర్తి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా టిడిపి నాయకులు, వార్డు ప్రజలు ప్రచారంలో పాల్గొన్నారు. బాణసంచా పేలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ క్రిష్ణారెడ్డికి ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డిని గెలిపించాలని కోరారు. స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే, పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

'శాంతినికేతన్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతసాగరం

జనవరిలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో మండలంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముగ్గురు విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే ప్రతిభ కనపరిచి అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల విజయానికి సహకారం అందించిన తల్లిదండ్రులకు, శాంతినికేతన్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.భువనేశ్వరికి, ఉపాధ్యాయులకు గోలి ప్రభాకర్ అభినందనలు తెలిపారు.

నవోదయకు 'విక్రమ్' విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ : అల్లూరు మండలంలోని విక్రమ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థిని బి.అమృత 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతికి నవోదయకు ఎంపికైంది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జి.వంశీకృష్ణ మాట్లాడుతూ స్కూల్ ప్రారంభమైన ఈ ఐదేళ్లలో తమ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయకు ఎంపికైనట్లు తెలియజేశారు. 2024-25 విద్యా సంత్సరానికి సంబంధించి ఇతర ఏ స్కూల్ విద్యార్థులకైనా తమ పాఠశాలలో ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. ఈ మేరకు కరస్పాండెంట్ వంశీకృష్ణతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది అమృతకు అభినందనలు తెలియజేశారు.



నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని దువ్వూరు, మర్రిపాడు గ్రామాల్లో సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, జనసేన నాయకులు భానుకిరణ్ పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ పేదలకు అండగా ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమయ్య, పార్థసారది, వెంకటేశ్వర్లు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని చిలకలమర్రి, కామిరెడ్డిపాడు గ్రామాలలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువుపై సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. చిలకలమర్రి ఉన్నత పాఠశాలలో ఫేస్ టు ఐఎఫ్‌పి ప్యానల్స్‌ను మండలంలో మొదటిగా రన్నింగ్‌లో తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థులకు తీసిన షూ కొలతలను వెరిఫికేషన్ చేశారు. అనంతరం నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండలంలోని 9వ మైలు సెంటర్లో జరిగే టిడిపి రోడ్ షో, బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని 9వ మైలు సెంటర్ నుంచి బి కె అగ్రహారం మీదగా బ్రాహ్మణక్రాక వరకు రోడ్ షో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం బ్రాహ్మణక్రాకలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్, కావలి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాలరెడ్డి, బీద రవిచంద్ర, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మేకపాటి శాంతకుమారి, కంభం విజయరామిరెడ్డి, చెంచలబాబు యాదవ్‌లకు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



మేకపాటిని కలిసిన లీగల్‌సెల్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ నాయకులు సోమవారం ఆత్మకూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో వైసిపికి అవసరమైన సేవలు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో జూనియర్ న్యాయవాదులను సైతం ఆదుకునేలా వైఎస్ఆర్‌లా నేస్తం ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించారని, రానున్న ఎన్నికల్లో పార్టీకి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామన్నారు. అంతకు ముందు ఎంఎల్ఎ మేకపాటి పట్టణంలోని పలు వార్డుల్లో పలువురు సీనియర్ నాయకులను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, న్యాయవాదులు టి.తిరుపతమ్మ, నజీరు, వెంకటరమణమ్మ, మల్లికార్జున, నరసింహులు, బాబు, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.146/2022

కెనరా బ్యాంక్, మొగిలిచర్ల బ్రాంచ్,
R/by బ్రాంచ్ మేనేజర్, మొగిలిచర్ల. - ప్లయింటిఫ్ / వాది

Vs

యర్రా మోహన్ రావు - ప్రతివాది / డిఫెండెంట్

నోటీసు

To,
యర్రా మోహన్ రావు, తండ్రి **అంకయ్య,**
R/o 1st వార్డు, గుడవల్లూరు గ్రామం, కొండాపురం మండలం, SPSR నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం కందుకూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **తేది 19-04-2024** న వాయిదా వేసి వున్నందున ఆ రోజు **ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట మీరు హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున మీ కేసు తీర్మానించబడును.

ఇట్లు
బండారు లక్ష్మీ నారాయణ
బెజవాడ క్రిష్ణయ్య చౌదరి
వాది తరుపు అడ్వకేట్స్, కందుకూరు,
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.261/2022

బత్తిని సుబ్బారావు - వాది

Vs

గొల్ల నరసమ్మ
మరియు ఒకరు - ప్రతివాదులు

To,
D2. **గొల్ల మధుబాబు,** తండ్రి లేట్ **బగాది,**
H.No.120, వెస్ట్ మంగళిపాలెం, Opp: ఆంజనేయ స్వామి టెంపుల్, కందుకూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లా, SPSR నెల్లూరు జిల్లా, ఏ.పి.

పై నెంబరున వాది మీ మీద దావా పరిహారములకు డిక్రీ కోరుచూ దావా దాఖలు చేసినందుకు మీకు దావా సమను నిమిత్తం **తేది 22-04-2024** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **22-04-2024**
కందుకూరు

వై.సాంబశివరావు
వాది తరుపు అడ్వకేటు, కందుకూరు,
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, ఏ.పి.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 31 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Medarmetla Sridevi** and 7 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Medarametla Sridevi,** D/o **Jayaram Naidu,** Occ: House Wife, R/o D.No. 4-1-336, Kodandarampuram, A.C. Nagar-524002, Nellore City, SPSR Nellore District.
Opp-5. **Medarametla Suneel Kumar,** S/o **Jagan Mohan Prasad,** Occ: Contract Work, R/o D.No: 4-1-336, Kodandarampuram, A.C. Nagar-524002, Nellore City, SPSR Nellore District.
Opp-8. **Mukkamalla Raja Gopal Reddy,** S/o **Sankaraiah,** Occ: Secondary Grade Teacher, Allurupadu, G.C., R/o. Suhasini Nagar, Opp: Moulali Shop, Buchireddypalem-524305, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 281 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Thatiparthi Ramesh Kumar** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Thatiparthi Ramesh Kumar,** S/o **Raghava Rao,** Occ: Supervisor., R/o. Flat No: T1, S.R. Residency, 3rd Floor, 4th Street, Nethaji Nagar, A.K. Nagar, Nellore City, SPSR Nellore District-524004.
Opp-2. **Pattem Muni Krishna,** S/o **Munuswamy,** Occ: Assistant Branch Manager, Head Office, APGB, R/o. Flat No.302, 4th Floor, Nanda Nandana Nilayam, Sivagiri Colony, Mulapet, Nellore City, SPSR Nellore District-524002.
Opp-4. **Shaik Masthan Basha,** S/o **Chand Saheb,** Occ: Business., R/o. D.No: 22/830, Kummari Street, Dycus Road, Nellore City. SPSR Nellore District-524003.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో కందుకూరు

I.P.No.38/2019

వున్నం మాలకొండయ్య - పిటిషనరు

Vs

మన్నేపల్లి మాలకొండయ్య, వగైరా - రెస్పాండెంట్లు

To,
4. గోరంట్ల మాల్యాద్రి, S/o **పిచ్చెన్న,**
చింతలదీవి, కొండాపురం మండలం,
SPSR నెల్లూరు జిల్లా.

పై నెంబరున పిటిషనర్ మీపై పిటీషన్ దాఖలు చేసినందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఉత్తర్వు చేసినారు. కాబట్టి వాయిదా రోజు అనగా **తేది 15-04-2024 న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును. కాబట్టి తెలియపరచడమైనది.

వాయిదా : 15-4-2024

బి.వి. మురళీక్రిష్ణ
పిటీషనర్ తరపు న్యాయవాది.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 266 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Marupuru Yamini Pradeep** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Marupuru Yamini Pradeep,** S/o **Rathnam,** Occ: Business., R/o. D.No.5-1-213, Rebalavari Street, Near Rebala Childrens Hospital, Nellore-524001, SPSR Nellore District-524002.
Opp-2. **Vudutha Adithya,** S/o **Chandra Sekhar,** Occ: Senior Accountant., R/o D.No.17-4-1/2, Karnala Vari Street, Nellore City-524001, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 19 of 2022

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Syed Jameel** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Indurupalli Sasi Indrani,** D/o **Ramanaiah,** Occ: Panchayat Secretary., R/o D.No. 26/5/326, Venkat Nagar, Vedayapalem-524004, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 134 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Syed Abdul Hafeez** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-4. **Shaik Khader Basha,** S/o **Nazeer Basha,** Occ: LP-Hindi, M.P.U.P.S. Zammavaram, A.S.Peta Mandal-524322, SPSR Nellore District. resident at Pedda Maseed Street, Atmakur - 524322, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే26-04-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి నేత దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని సోమరాజుపల్లి గ్రామంలో టిడిపి నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఈదురు చెన్నయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇరువురు గెలుపు తథ్యమన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత వేమిరెడ్డి దంపతులదన్నారు. మహోన్నత వ్యక్తులు మనకు నాయకులుగా రావడం అందు లోనూ మన నియోజకవర్గానికి ఎంఎల్ఎగా పోటీ చేయడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. కార్యక్రమ ంలో టిడిపి నేతలు షేక్.అఫీజ్, తుమ్మలపెంట హరి, పాండిచ్చేరి గణేష్, నాగిరెడ్డి రమణయ్య, ఈదురు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కాటంరెడ్డి చేరికపై ముహూర్తం ఖరారు

ప్రజాశక్తి-నెల్లూరుడెస్క్

అల్లూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు 3 సాయంత్రం లేదా, 4వ తేదీ ఉదయం వైసిపిలో చేరనున్నట్లు ఆయన తెలియజేశారు. సోమవారం ఆయన నివాసంలో వైసిపి ఎంపి అభ్యర్థి విజయ సాయి రెడ్డి చర్చించారు. అనంతరం విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో చేరిక ఉంటుందని తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి తమ పార్టీలోకి రావడం తమకు కొండత బలం వచ్చిందని విజయం ఖాయ మన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, వైసిపి జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, కందుకూరు పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

మండల పరిధిలోని నల్లవారి తోటలో టిడిపి కార్యాలయాన్ని బీద రవిచంద్ర, వేమి రెడ్డి కృష్ణారెడ్డిలు సోమవారం ప్రారంభించారు. అనంతరం బీద రవి చంద్ర మాట్లాడుతూ పార్టీలోకి ఎవరు వచ్చినా తప్పక ఆహ్వానిస్తామని తెలిపారు. అనంతరం 70 కుటుంబాలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అల్లూరు క్లస్టర్ ఇన్‌ఛార్జి పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మేడ కృష్ణారెడ్డి, మేడ శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు టౌన్ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణచైతన్య, బండి శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, కార్తీక్ శర్మ, టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో కార్నివాల్ 2024

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ఎస్ఆర్ కార్నివాల్ 2024 పేరుతో యూత్ హంగామా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యూత్ హంగామాలో వివిధ స్టాల్స్ అంటే జ్యూక్ బాక్స్, ఫ్లవర్ స్టాల్, కాయిన్ ఇన్ ది బకెట్, హిట్ ది గ్లాస్, రింగ్ రాజా ఫుడ్ కోర్ట్, జ్యూస్ స్టాల్ వంటి స్టార్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రుచులతో ఫుడ్ కోర్ట్ ప్రత్యేకత చాటుకుందని, ఇంకా రింగ్ రాజా స్టాల్, హిట్ ది గ్లాస్ స్టాల్స్ విద్యార్థిని, విద్యార్థులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం వల్ల వ్యాపార



ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

లావాదేవీలను విద్యార్థి దశలోనే నేర్చుకొనుటకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. సాయంత్రం విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొంనారు అని తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆర్‌వి రమణారెడ్డి, కార్నివాల్ కన్వీనర్ వి.సునీల్ రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి కృషి



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పేదవారి కల వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మెన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మండలం కొత్తూరు గ్రామంలో వైసిపి నాయకులు బీమవరపు వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, కోఅపరేటివ్ బ్యాంక్ చెర్మన్ గుణపాటి సురేష్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న మేనిఫెస్టోను గూర్చి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డబ్బులకమ్ముడు పోయే నాయకులు పార్టీలు మారారు తప్ప నిజమైన వైసిపి నాయకులు, ప్రజలు మాత్రం తమ పార్టీని విడలేదన్నారు. పేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పేదల అండ తమ పార్టీకి, తమనేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డికి ఉందన్నారు. కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ ఈగ విజయమ్మ, లేబూరు వెంకీ రెడ్డి, వెళ్ళ బానునాయుడు, వాసు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం



ప్రింటర్‌ను అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోకి పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన రమేష్, రాజమోహన్, నరశింహులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాఠశాల ఉన్నతి కోసం సోమవారం రూ.15వేలు విలువ చేసే ప్రింటర్‌ను పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లా డుతూ గురువులను గౌరవించినప్పుడే అత్యున్నత శిఖరాలు చేరవచ్చన్నారు. మెట్ట ప్రాంత అభివృద్ధి చెందాలన్నా మన తల్లిదండ్రుల కలలు నెరవేరాలన్న గురువుల సూచనలతో కష్టపడి చదవాలన్నారు. అనంతరం పాఠశాల అభ్యున్నతికి వారు అందించిన సహకారానికి ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షన్ పంపిణీకి అడ్డగింత

ప్రజాశక్తి-అనంతసాగరం

వికలాంగులకు, వృద్ధులకు పలురకాల పెన్షన్ల లబ్ధిదారులకు ఒకటో తేదీన వలంటరీల ద్వారా పంపిణీ చేసేవారని, చంద్రబాబు నాయుడు కుట్రవల్ల వలంటీర్లతో పెన్షన్ ఇవ్వకుండా అడ్డుకున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు గుణపాఠం చెప్తారని మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రెండు నెలలు వృద్ధులు, వితంతువులు, ఎండలు తీవ్రంగా ఉండడంతో సచివాలయాలకు వెళ్లి పెన్షన్ తీసుకోనే పరిస్థితి చంద్రబాబు వల్ల ఏర్పడిందన్నారు. టిడిపి గ్రామ సచివాలయ వలంటీర్లపై కక్ష సాధిస్తున్నారని తెలిపారు.

ఈ ఎన్నికల్లో టిడిపికి డిపాజిట్లు కూడా రావన్నారు. మళ్లీ వచ్చేది వైసిపి ప్రభుత్వమే అని, రెండోసారి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి శాసనసభ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఘనవిజయం సాధిస్తారన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: కుట్రలకు, కుతంత్రాలకు, వెన్నుపోట్ల కు మాజీ ముఖ్యమంత్రి బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సోమవారం మంత్రి మండలంలోని తోటపల్లిగూడూరు, ఇస్కపాలెం, తోటపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలపై ఘాటు విమర్శలు సంధించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణ లత, చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, తలమం చి సురేంద్ర బాబు, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబీకులు ప్రచారం ముమ్మరం చేశారు. నియోజకవర్గం అంతా ఒకసారి చుట్టి మరోసారి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ.. ప్రజలను పలకరిస్తూ.. మేమున్నామంటూ భరోసా కనిపిస్తూ.. విజయం వైపు అడుగులు వేస్తున్నారు. సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం 41వ డివిజన్ మనుమసిద్ధి నగర్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నెల్లూరు సిటీ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొంగూరు నారాయణను పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను ఆదరించి గెలిపించాలని.. వారు అభివృద్ధి ఏమిటో చూపిస్తారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగరం 52,48వ డివిజన్‌లో ఆమె ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామానికి చెందిన షేక్ అంజయ్య సాహెబ్ వారి మిత్రబృందం, 28వ డివిజన్లోని కొంతమంది నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెలూమ్ శ్రీనివాసులు రెడ్డి, కట్టా ధర్మయ్య, మారం శ్రీనివాసులు రెడ్డి, కుండా మురళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-వెంకటాచలం:టిడిపి అధికారంలోకి రాగానే వలంటీర్లపై ప్రత్యేక శ్రద్ధతీసుకుంటామని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కసుమూరు గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇళ్లకే పింఛన్లు చేర్చాలని కోరారు. 2019 ఎన్నికల సమయంలోనూ రైతు రుణమాఫీ నాలుగో విడత నిధులు జమను అడ్డుకున్న చరిత్ర వైసిపి నాయకులదని, వైసీపీ నేతల ప్రోద్భలంతో నే వాలంటీర్లు నేరుగా ఓటర్లను ప్రభావితం చేయడం, ప్రచారంలో పాల్గొనడం జరిగాయని తెలిపారు. ఈరోజు వైసీపీ నాయకులు కారణంగా వలంటీర్లు బలి అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. వాలంటీర్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వారికి మంచి భవిష్యత్తు కల్పిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి జిల్లాలో పింఛన్ పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మడి రాజా యాదవ్, బొమ్మి సురేంద్ర, కుంతి శ్రీనివాస్ యాదవ్, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, వెంకయ్య నాయుడు, ప్రభాకర్ నాయుడు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.